Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 20 ఆదివారం సంపుటి : 28 సంచిక : 250

# తుఫాన్ తో దాదాపు రూ. 300 కోట్ల పంట నష్టం



- రైతులను ఆదుకునేందుకు చర్యలు
- నష్ట తీవ్రతను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తా
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

(అగ్ని ప్రతినిధి, ప్రకాశం జిల్లా) ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ప్రకాశం జిల్లాలో పంట నష్టం తీవ్రంగా ఉందని, పశ్చిమ ప్రకాశంలో రైతులు మరింత నష్టపోయారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. పంట నష్టం విలువ దాదాపు 300 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు మంత్రి డోల పేర్కొన్నారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి పొదిలి మండలం కొండాయపాలెం గ్రామంలో పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి డోల మాట్లాడుతూ నష్ట తీవ్రత చాలా ఎక్కువగా ఉందని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు ఇప్పటికే ప్రాథమిక 2లో

# చడ్డీ గ్యాంగ్ తో అప్రమత్తంగా ఉండాలి



- డి.ఎస్.పి నాగరాజు

అగ్ని న్యూస్,మార్కాపురం( అక్టోబర్ 19): జిల్లాలో చెడ్డి గ్యాంగులు సంచరిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం డిఎస్పీ నాగరాజు సూచించారు శనివారం ఆయన తనకార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మార్కాపురం డివిజన్లోని అన్ని గ్రామాల ప్రజలు చడ్డి గ్యాంగ్ వంటి దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు డోర్లు సక్రమంగా వేయడం, తాళాలు వేయడం తప్పనిసరిగా చేయాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా మీ గ్రామాల్లో సంచరిస్తుంటే వెంటనే మీ ఎస్సై కి సమాచారం అందించాలన్నారు. ఒంగోలులో చడ్డి గ్యాంగ్ కదలికలను పోలీసులు పసిగట్టారని, ఇటీవల చీమకుర్తి లో చోరీ జరిగిన సంఘటన అందరికీ తెలిసిన విషయమే అన్నారు. మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో ప్రజలందరూ గ్యాంగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని 2లో

# గ్రామాల అభివృద్దే ఎన్డీయే కూటమి లక్ష్యం


- రూ. 80 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,కొమరోలు(అక్టోబర్ 19):గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయేకూటమి లక్ష్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు పల్లె పండుగ – ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలలో భాగంగా కొమరోలు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రూ. 80 లక్షలతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రగతిని సాధించినపుడే పల్లెల్లో పండుగ అని, ఆ దిశగా గ్రామాల్లో అన్నీ సదుపాయలను కల్పించేందుకు, పేద ప్రజలకు మేలు చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మస్తాన్ రావు, డీఈ సుబ్బారెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ వీరయ్య, డిప్యూటీ తహసీల్దార్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి, గోడి ఓబుల రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, శ్రీనివాస చౌదరి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దు


– జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 19): క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి హితబోధ చేశారు. శనివారం స్థానిక సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుతున్న సదుపాయాలను, వసతులను 2లో

# మూల మలుపులో గుంత... చూస్తే భయం వేస్తుంది !



2లో

RK అగ్నిన్యూస్ The Power Of Truth
20 ఆదివారం , అక్టోబర్ 2024

## తుఫాన్ తో దాదాపు రూ. 300 కోట్ల పంట నష్టం

**మొదటి పేజి తరువాయి**

అంచనాలు రూపొందించారని, నష్ట తీవ్రతను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిహారం ప్రతి నష్టపోయిన రైతుకు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 3750 హెక్టార్లలో పంట నష్టం సంభవించిందన్నారు. సజ్జ, పొగాకు, బొప్పాయివంటి పంటలు తీవ్రంగా నష్టపోయాయని వివరించారు. మరోసారి క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తారని పేర్కొన్నారు.నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గం లోని పొదిలి, కొనకనమిట్ల తదితర మండలాల్లో రైతులు ఎక్కువగా నష్టపోయారని, వారిని ఆదుకునేందుకే మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ని,జిల్లా కలెక్టర్ అన్సారీయాను క్షేత్ర పర్యటనకు తీసుకు వచ్చానని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు ఎవరుఅధైర్య పడవద్దన్నారు. వీరి వెంట వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ అధికారులు ఉన్నారు.

## చడ్డీ గ్యాంగ్ తో అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి**

సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన ఇండ్ల పైన నిఘా పెట్టి గ్యాంగ్ దుండగులు చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా పట్టణాలు, గ్రామాలకు దూరంగా ఉండే దేవాలయాలలోని హుండీలను దొంగిలిస్తూ, చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. పండుగలకు శుభకార్యాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ముందస్తుగా స్థానిక పోలీసులకు సమాచారం తెలియజేయాలని డిఎస్పి నాగరాజు సూచించారు.అంతేకాకుండా డివిజన్ పరిధిలో చిల్లర దొంగలప్రభావం ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దు

**మొదటి పేజి తరువాయి**

పరిశీలించారు. వారి మీద ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి మాట్లాడుతూ మీరు జైల్ లో ఉండడం వల్ల మీ కుటుంబ సభ్యులు ఎంతో మనోవేదన చెందుతున్నారన్నారు. ఆవేశాలకు లోను కావద్దని తెలియజేశారు. ప్రైవేట్ గా లాయర్లు పెట్టుకునే స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదినిఅందజేస్తామన్నారు. న్యాయ సేవాధికార సంస్థ చట్టము, బెయిల్స్ గురించి తెలియజేశారు. స్టోర్ రూమ్ ను పరిశీలించి వేరుశనగ పప్పులు, ధనియాలు ,పసుపు నాణ్యతగా లేదని అన్నారు. విచారణ ఖైదీలకు మంచి నాణ్యత గల ఆహారాన్ని అందించాలన్నారు. లీగల్ ఎయిడ్ లాయర్లకు కేసులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. మేరీ సారా దానమ్మ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. ఓంకార్ ,జైల్సూపరిండెంట్ యు.లింగా రెడ్డి, లీగల్ ఎయిడ్ లాయర్లు కే .రవి ప్రకాష్ బాబు ,ఎం. పిచ్చయ్య యాదవ్, యస్ కె. ఫాజిల్ న్యాయవాదులు కే. జనార్దన్ రాజు ,ఎమ్మెస్. రైడర్ బాబు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూదన్ రావు పాల్గొన్నారు. అలాగే గిద్దలూరు సందర్శనలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. ఆహారాన్ని నాణ్యంగా సరైన సమయంలో అందించాలన్నారు. విద్యార్థులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు. వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. క్రమశిక్షణతో చదువుకుని మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని తెలియజేశారు.టోల్ ఫ్రీ నెంబర్ కరపత్రాలను పాఠశాలలో అంటించమని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి. ఏ.ఓంకార్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి , అనురాధ ఉపాధ్యాయులు, విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు .పిఆర్ కాలనీలోని ఎంపీపీ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకము మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని న్యాయవాది కే .రవి ప్రకాష్ బాబు లు పరిశీలించారు.

## మూల మలుపులో గుంత... చూస్తే భయం వేస్తుంది !

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 19): మార్కాపురం మార్కెట్ యార్డ్ సమీపంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై అడుగు వెడల్పు,అడుగు లోతున గోతి ఏర్పడింది. ఈ రహదారి నుండి మార్కాపురంకు వచ్చే వాహనాలు ఈ గుంతలో పడి ఇబ్బందులు పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ రహదారిలో ప్రజాప్రతినిధులు, అధికారులు,అనధికారులు, సామాన్యులు నిత్యం వాహనాల పైన ప్రయాణం చేస్తూ ఉంటారు. అయినా చిన్నపాటి మరమ్మతులతో ఆ గుంత పూడ్చే అవకాశం ఉన్నప్పటికీ, ఆర్ అండ్ బి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఎన్ హెచ్ హైవే సిబ్బంది కూడా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో చిన్న చిన్న కార్లు, ఆటోలు, బైకులు ఈ గుంతలో పడి ఇబ్బందులు పడ్డ సందర్భాలు ఉన్నాయి. మూలమలుపు సమీపంలో గుంత ఉండటం వలన వాహన చోదకులకు నరకంగా మారింది. ఐనా అధికారులు నిమ్మకు నీరు నీరెత్తినట్లు ఉంటున్నారు. ఈ మధ్య వర్షాలకు మునిసిపల్ సిబ్బంది మట్టితో తాత్కాలికంగా పూడ్చిన తాజాగా కురుస్తున్న వర్షాలతో మట్టి పూర్తిగా కొట్టుకుపోయి గుంత పెద్దదిగా అయినది . ఈ మార్గంలో వాహన చోదకులకు పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వాహన చోదకులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# చిరు వ్యాపారస్తుల ధర్నా



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 19): స్థానిక కంభం రోడ్డులో 30 సంవత్సరాలుగా బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నామని ఇప్పుడు వాటిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నోటీసులు ఇవ్వడం పట్ల చిరు వ్యాపారస్తులు నిరసన తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి వెంకట రామిరెడ్డి నేతృత్వంలో చిరు వ్యాపారులు మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## చెన్నకేశవ స్వామి కి వెండి పాత్రలు బహుకరణ



అగ్నిన్యూస్,మార్కాపురం(అక్టోబర్19):మార్కాపురం పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో స్వామివారికి 992 గ్రాముల రెండు వెండి పాత్రలను రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ మండవేముల శివరామ కృష్ణ , దంపతులు స్వామి వారికి సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు వీటిని స్వీకరించారు.


## 20 సూత్రాల కమిటీ ఛైర్మన్

### లంకా దినకర్ ను అభినందించిన శాసనాల



అగ్ని న్యూస్,అమరావతి (అక్టోబర్ 19): రాష్ట్ర సచివాలయంలో 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన చిరకాల మిత్రులు, బిజెపి రాష్ట్ర నాయకులు లంకా దినకర్ ను టీడీపీ రాష్ట్ర పరిశీలకులు ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం శాసనాల,లంకా దినకర్ ను కలిసి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో 20 సూత్రాలను అమలు చేయడం ద్వారా ప్రజలకు మంచి జరిగేలా చూడాలని ఆకాంక్షించారు.

## చెడ్డీ గ్యాంగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- ఎస్సై చౌడయ్య

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 19): మండల ప్రజలు, చెడ్డీ గ్యాంగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చౌడయ్య ప్రజలకు సూచించారు. తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన వారి ఇండ్లపై చెడ్డీ గ్యాంగ్ దుండగులు దృష్టి పెడుతునారన్నారు.పట్టణం, గ్రామాలకు దూరం ఉండే దేవాలయాల్లోని హుండీలను చెడ్డీ గ్యాంగ్ దొంగలిస్తున్నారు. ఒంగోలులో చెడ్డీ గ్యాంగ్ కదలికలను పోలిసులు పసిగట్టారు. పండుగలకు, పెండ్లిలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు తెలియ జేయాలని ఎస్సై సూచించారు. దొంగల ప్రాభవం ఉన్నందున మండలంలోని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై చౌడయ్య విజ్ఞప్తి చేశారు.

## పల్లె పండుగతో రోడ్లకు మహర్దశ



అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 19): మండల కేంద్రం తర్లుపాడు లో 48 లక్షల రూపాయల తోహొతర్లుపాడు బిసి కాలనీ, కోట బజార్లో సీసీ రోడ్లు, డ్రైన్ల పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద తర్లుపాడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తర్లుపాడు టిడిపి నాయకులు మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధి పండగ మొదలైందని, ఇది అసలైన పండగని, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు బాగుంటేనే రాష్ట్రాలు, దేశము బాగుంటాయని, గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వంను అధికారంలోకి తీసుకొచ్చారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌హో రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి సీఎం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగష్టు23న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభీష్టం మేరకు సీసీ రోడ్లు, డ్రైన్లు పనులను చేస్తున్నామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం అనేది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ఒకేరోజు 13,326 పంచాయతీలకు గ్రామసభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చారిత్రాత్మక విషయమని, పల్లె పండుగలో రాష్ట్రంలో 4,500 కోట్లతో 30 వేల పనులను చేపడుతున్నామని అన్నారు. గ్రామాలను ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వన్నెబోయిన అంకమ్మ, టీడీపీ నాయకులు కాలంగి శ్రీనివాసులు, గౌతుకట్ల సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, గోసు నరసింహ, ఈర్ల పెద్ద కాశయ్య, జాన్ బనియన్, గోసు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పొగాకు రైతు కుదేలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 19): మండలంలోని పాముల పల్లెలో ఇటీవల కురిసినా వర్షానికి పొగాకు పంట వేసిన రైతులు కుదేలయ్యారు. పెట్టుబడి పెట్టి కష్టపడి పంట వేసి ఆశలన్నీ ఆ పంట పైనే పెట్టుకోవడం, వర్షం వచ్చి ఆ ఆశలను అడియాశలు చేసిందని పొగాకు రైతులు వాపోతున్నారు. పంటనే నమ్ముకుని జీవిస్తున్న తాము నష్టపోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## లంక దినకర్ ను అభినందించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 19):ఏపీ సచివాలయంలో రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా లంక దినకరన్‌ను  ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని కేంద్ర రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి పథకాలను పేదలకు రైతాంగానికి అందేలాకృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల నాగేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంధి సత్యనారాయణ, బీజేవైఎంఐటి సెల్ రాష్ట్ర కన్వీనర్ జీవి రెడ్డి,ఎర్రగొండపాలెం మండల అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ, పెద్దారవీడు మండలఅధ్యక్షుడు బి కోటిరెడ్డి, దోర్నాల మండల అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డిలుఉన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



### - అగ్ని న్యూస్ కి స్పందించిన ఏవో

అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 19): మండలంలోని శివాపురం గ్రామంలో అకాల వర్షాలతో  రైతు ఆశలు ఆవిరయ్యాయి. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అగ్ని న్యూస్ శీర్షిక పై ఏవో బుజ్జి బాయ్ స్పందించారు. శివపురం గ్రామంలోని నష్టపోయిన పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. అంతేకాకుండా పంట నష్టము వివరాలను ప్రభుత్వానికి తెలియజేసి నష్టపోయిన రైతులకు ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



### - శాసనసభ్యులు కందుల

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (అక్టోబర్ 19): నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని  ఆదర్శ గ్రామంగా  తీర్చిదిద్దడమే నా లక్ష్యమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కొనకనమిట్ల మండలంలోని గొట్లగట్టు, పెదారికట్ల, సిద్దవరం గ్రామాలలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమాలలో పాల్గొన్నారు. మొదటగా సిసి రోడ్డు  కు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తో పార్టీ నాయకులు అధికారులు కొత్త ఉత్సాహంతో పాల్గొని  పల్లెల్లో పండుగ వాతావరణం తీసుకొచ్చారని కొనియాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 85 కిలోమీటర్ల సిసి రోడ్డు  నిర్మాణాన్ని పూర్తి చేశామని  వైసిపి ప్రభుత్వం పూర్తిగా అభివృద్ధిని పక్కనపెట్టి  వైసిపి నాయకులు సంపాదనపై  దృష్టి పెట్టారని అన్నారు. వచ్చే మూడు నెలల కాలంలో  నియోజకవర్గంలో దాదాపు 30 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు వేయను అని, ఇదే మండలంలోని గుడ్డపల్లి గ్రామాన్ని మొదటిగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తామని తదనంతరం అన్ని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మోర బోయిన బాబురావు, పొదిలి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, గొట్లగట్ల సర్పంచ్ సుఖదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## లంక దినకర్ ను అభినందించిన టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్,అమరావతి (అక్టోబర్ 19):ఆంధ్రప్రదేశ్ వెలగపూడి సచివాలయం నందు 20 సూత్రాల కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన లంక దినకర్ ను, పలువురు టీడీపీ నాయకులు కలిసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డ్ చైర్మన్  దామచర్ల సత్య, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సీడాప్ చైర్మన్ చైర్మన్ గుణపాటి దీపక్  రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు చైర్మన్ శివశంకర్ లు శనివారం లంక దినకర్ ను ఘనంగా సత్కరించిన వారిలో ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


## ఒంటెద్దు పోకడలు అబద్దాల ప్రచారం మీకే సాధ్యం



- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై ఫైర్ అయిన మండల టీడీపీ అధ్యక్షులు

అగ్ని న్యూస్,పుల్లలచెరువు (అక్టోబర్ 19): ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పై పుల్లల చెరువు మండల టీడీపీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ మండిపడ్డారు. ఎమ్మెల్యే తాటిపర్తి శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంపై, అలాగే తమ నాయకులపై అబద్దాల ప్రచారాలు చేస్తున్నారని వాటిని ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గం లో వందల మందికి ట్రాన్స్ఫర్ లు జరిగాయని ఏ ఒక్కరి దగ్గర డబ్బు తీసుకున్నట్లు నిరూపించగలరా, నీతి నిజాయితీకి కట్టుబడి ఉండే నాయకుడు మా ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అని తెలిపారు. నియోజకవర్గంలో వైసీపీ హయాంలో మీ వైసీపీ నాయకులు చేసిన ఘనకార్యాల పై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. కావాలనే మా నాయకుడి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ను విమర్శించే స్థాయి నీది కాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు.నియోజకవర్గ సమస్యలపై మాట్లాడటం చేతకాదు కానీ బురద రాజకీయం చేయడం మాత్రమే మీకు తెలుసన్నారు. మీ నాయకుడి ఇసుక దోపిడీ పై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీ వైసీపీ నాయకులు దోచుకున్న దానిపై దృష్టి పెట్టాలని లేకపోతే రాబోవు రోజులలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తెలిపారు.

## 20 సూత్రాల పథకం చైర్మన్ ను అభినందించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 19): ఆంధ్ర ప్రదేశ్ 20 సూత్రాల ఆమలు పథకం చైర్ పర్సన్ గా బీజేపీ నాయకులు లంక దినకర్ శనివారం వెలగపూడి సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి నాయకులు పి వి కృష్ణారావు, శాసనాల సరోజినీ, తదితర నాయకులు కలిసి ఆయనను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

## గొబ్బూరు మాజీ సర్పంచ్ ఏలూరి కొండమ్మ మృతి



- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,పెద్దారవీడు(అక్టోబర్ 19): మండల వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరు వెంకట నారాయణరెడ్డి తల్లి, గొబ్బూరు మాజీ సర్పంచ్ ఏలూరి కొండమ్మ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. అలాగే ఆమె కుమారుడు ఏలూరి వెంకటనారాయణ రెడ్డికి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయనతో పాటు జడ్పిటిసి ఏరువాచలమారెడ్డి, మాజీ ఎంపీపీ కోటిరెడ్డి, మండల సీనియర్ నాయకుడు వల్ల ఈశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోకల ఆవుల యాదవ్, గొబ్బూరు సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, దద్దనాల వెంకట్ రెడ్డి, బట్టగిరి రమణారెడ్డి మరియు మండల నాయకులు, గ్రామస్తులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.










ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

# జాబ్ మేళా



Andhra Pradesh State Skill Development Corporation
(Department of Skills Development & Training – Government of A.P)
Monthly Jobmela-Prakasam District.

| S.NO | Company Name | Job Role | Qualification | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Innov sourse(SBI Cards) | Relationship Executive,Branch Relationship Executive | Inter &Above | Markapuram,Yerragondapalem, Donakonda,Ardaveedu,Thripuranthakam, Dornala, Giddalur & Podili | RS.15,000-20,000/- CTC PM | 20 | Male/Female | 19 to 28 Years |
| 2 | Nava Bharath Fertilaizers | Sales Executive | 10th and Above | Markapuram & Cumbum | Rs. 12,000+TA+DA Incentives PM | 20 | Male | 19 to 27Years |
| 3 | Kallam Textiles | Electricians & Fitters | ITI Fitter & ITI Electrician | Addanki | RS.13,000 CTC/ PM | 10 | Male | 19 to 28 Years |

Job Mela Date: 22-10-2024
Venue : NAC Training Center, C/o sericulture office ,Opposite: Sri Sai Balaji school ,Tarlupadu Road Markapuram,Prakasam District.
PIN : 523316

Contact Number:7013950097

Registration link: https://tinyurl.com/mv7rwhse
Web Site : https: //naipunyam.ap.gov.in/

Register Here

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 19): ఈనెల 22 వ తేదీన తర్లుపాడు రోడ్డు లోని సెరికల్చర్ ఆఫీస్ వద్దగల ఎన్ఎసి ట్రైనింగ్ సెంటర్ లో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు ప్రకాశం జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇన్నోవా సోర్స్ ఎస్బిఐ కార్డ్స్, నవభారత్ ఫర్టిలైజర్స్, కళ్ళం టెక్స్టైల్స్ కంపెనీలు పాల్గొంటాయని, ఎ స్ ఎస్ సి, ఇంటర్, ఐటిఐ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, మరిన్ని వివరాలకు 7013950097 ను సంప్రదించాలని తెలిపారు.



# మెట్ల పై నుంచి పడి మహిళ మృతి

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 19):మండలం లోని గొట్టిపడియ గ్రామానికి చెందిన బంగారు సుబ్బమ్మ ( 73 ) ప్రమాదవశాత్తు మెట్ల పై నుంచి కింద పడి మృతి చెందారు. ఇంట్లో ఉన్న సన్నజాజి పువ్వులు కోసేందుకు మిద్దె మెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు జారీ కింద పడింది .దీంతో తలకు బలమైన రక్త గాయాలు అయ్యాయి. 108 అంబులెన్స్ లో మార్కాపురం గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుని వచ్చారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు గ్రామీణ ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డిఆర్ యుసిసి మెంబర్ గా మరోసారి ఆర్కేజె నియామకం



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 19): గుంటూరు రైల్వే డివిజన్ సలహా మండలి సభ్యులు గా మార్కాపురం పట్టణానికి చెందిన ఆర్కేజె నరసింహం మరోసారి నియమితులయ్యారు. ఈ మేరకు గుంటూరు రైల్వే డివిజన్ మేనేజర్ రామకృష్ణ, ఆర్కేజె కి నియామకపు పత్రం అందజేశారు. అనంతరం ఆర్కేజె నరసింహం మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులకు తన పరిధిలో సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# చిల్లకంప తో చిక్కిపోయిన నక్కల వాగు



అగ్ని న్యూస్,గిద్దలూరు(అక్టోబర్ 19): గిద్దలూరు పట్టణంలో నక్కల వాగు ప్రధానమైనది.పాముల పల్లె కొండలలో,నల్ల బండా ఎగువన కురిసిన వర్షము ఈ వాగు గుండ ప్రవహించి సగిలేరు వాగులో కలుస్తుంది. ఒకప్పుడు నక్కల వాగు వర్షాలు కురిసిన సమయంలో నీటి ప్రవాహంతో జలకళలాడుతుంది. ప్రస్తుతము కాలంలో నక్కల వాగులో పూర్తిగా చిల్ల చెట్లు పూడికతో నిండిపోవడం వలన ఈ వాగు అనేది కనుమరుగవుతుంది. గతంలో ఈ వాగులో నీటి ప్రభావం ఎక్కువగా ఉండటం వలన చుట్టుపక్కల ఉన్న కాలనీలు కూడా నీటిలో మునిగిన సంఘటనలు కూడా జరిగాయి. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాల దృష్ట్యా ఈ వాగులో ఉన్న పూడిక ,చిల్ల చెట్లను తొలగించడం వలన వర్షపు నీరు ప్రవహిస్తుందని కొంతమేర రైతులకు మరియు నీరు నిలబడి ఉండడం వలన భూగర్భ జలాలు పెరిగి కొంతమేర ఈ ప్రాంతంలో ప్రజలకు నీటి కష్టాలు కూడా తొలుగుతాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి నక్కల వాగులో ఉన్న చిల్ల చెట్లను పూడికను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



# శ్రీశైల దేవస్థానం ఈవో బదిలీ

అగ్ని న్యూస్, శ్రీశైలం (అక్టోబర్ 19) : శ్రీశైలం దేవస్థానం ఈవో పెద్దిరాజు ను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన్ను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. శ్రీశైలం ఆలయంలో అసిస్టెంట్ కమిషనర్ గా ఉన్న ఇ. చంద్రశేఖరెడ్డిని దేవస్థానం ఇన్చార్జి ఈవోగా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. రెవెన్యూశాఖ నుంచి వచ్చిన పెద్దిరాజు డిప్యుటేషన్ పై ఏడాదిగా శ్రీశైలం ఆలయ ఈవోగా పనిచేస్తున్నారు. శనివారం చంద్రశేఖర్ రెడ్డి ఈఓ గా బాధ్యతలు స్వీకరించారు.

# టీడీపితోనే గ్రామాభివృద్ధి



## మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ యాదవ్

అగ్ని న్యూస్,గిద్దలూరు(అక్టోబర్ 19): తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని గిద్దలూరు మండల టీడీపీ నాయకులు,ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ అన్నారు.గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ ది ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా ఉయ్యాలవాడ పంచాయతీ లో సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ సర్పంచ్ భాస్కర్, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ , టీడీపీ నాయకులు మౌలాలి,టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్, మునిస్వామి రెడ్డి,సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమలయ్య ,సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

**కంపెనీ డైరెక్టర్స్**

మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)